క్లుప్తంగా

కొనసాగుతున్న పంటల సర్వే

లక్ష్మణచాంద: మండలంలో పంటల నమోదు సర్వే కొనసాగుతోంది. ఏవో ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు గురువారం ధర్మారం, పీచర గ్రామాల్లో ఏఈవో పవిత్ర, కనకాపూర్ క్లస్టర్ పరిధిలోని గ్రామాల్లో ఏఈవో సంతోష్‌కుమార్, లక్ష్మణచాంద క్లస్టర్ పరిధిలోని గ్రామాల్లో ఏఈవో ఉమామహేశ్వరి పర్యటించి యాసంగిలో సాగు చేస్తున్న పంటల వివరాలను నమోదు చేశారు. వారు మాట్లాడుతూ పంట విక్రయించే సమయంలో ఇబ్బంది పడకుండా ప్రతి రైతు విధిగా పంటల వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.

సీపీఐ ఆవిర్భావ వేడుకలు

కడెం: మండల కేంద్రంలో గురువారం సీపీఐ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు భుక్యా రమేశ్ ఆ పార్టీ జెండా ఎగురవేసి మాట్లాడారు. దేశంలో సమసమాజ స్థాపన, స్వాతంత్య్ర సాధనే లక్ష్యంతో 1925లో సీపీఐ లక్నోలో ఏర్పడిందన్నారు. మేస్త్రీ సంఘం మండలాధ్యక్షుడు కోటయ్య, భూదయ్య, లక్ష్మణ్, తదితరులున్నారు.

ఇన్‌చార్జి ఎంపీపీకి సన్మానం

లోకేశ్వరం: మండలంలోని ధర్మోర గ్రామంలో ఇన్‌చార్జి ఎంపీపీ మామిడి నారాయణ్‌రెడ్డిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. అసిబొద్దీన్ పటేల్, బైండ్ల సాయన్న తదితరులున్నారు.

రాష్ట్ర బృందం పర్యటన



పాఠశాలలో మాట్లాడుతున్న సభ్యులు

తానూరు: మండలంలోని ఎల్వి జిల్లా పరిషత్ పాఠశాలను గురువారం 'ఉన్నతి', 'లక్ష్య' కార్యక్రమాల రాష్ట్ర కమిటీ బృందం సభ్యులు పర్యటించారు. విద్యార్థుల హాజరుశాతం, ఆన్‌లైన్‌లో నమోదు, పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ వివరాలు తెలుసుకున్నారు. 6 నుంచి 9వ తరగతి వరకు నిర్వహిస్తున్న ఉన్నతి కార్యక్రమాల అమలును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తనిఖీ బృందం సభ్యులు విజయ్‌కుమార్, రాజేశ్వర్, ప్రధానోపాధ్యాయుడు నరేందర్ తదితరులు ఉన్నారు.

ఏర్పాట్లు పరిశీలన

నర్సాపూర్(జి): మండలకేంద్రం నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో అడవిలో వెలిసిన శ్రీ భ్రమరాంభిక మల్లికార్జునస్వామి కల్యాణం, దేవుని చెరువు జాతర శని, ఆదివారాల్లో నిర్వహించనున్నారు. స్వామివారి కల్యాణం, జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ పరిసరాలు, పార్కింగ్, ఇతర వసతులపై ఏర్పాట్లను నిర్మల్‌రూరల్ సీఐ శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మల్లేశ్, కోఆప్షన్ సభ్యులు ఫసి, ఎస్సై రవీందర్ పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

ఖానాపూర్: పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో సామూహిక నిత్యాన్నదాన కార్యక్రమానికి భక్తులు గురువారం రూ.నాలుగు వేల విరాళం అందజేశారు. గురుస్వామి రాం సతీష్ సన్నిధానానికి చెందిన భక్తులు విరాళాన్ని ఆలయ కమిటీ అధ్యక్షుడు అడిదెల రాజన్నకు అందజేశారు. కార్యక్రమంలో చిన్నం సత్యం, కంటం రవీందర్, బాపురావు, తిలక్‌రావు, హరీశ్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు



పాఠశాలలో విద్యార్థులతో నేతలు

కడెం: కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యం బలోపేతానికి కృషి చేస్తోందని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పొద్దుటూరి సతీశ్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని గురువారం మండలంలోని ధర్మాజీపేట్ పంచాయతీలోని కుర్రగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. వాజీద్‌ఖాన్, సత్యం, జగన్‌రెడ్డి, రహీం, బబ్లూ, సలీం, సత్యంచారి, అశోక్, భీమేశ్, రాజన్న ఉన్నారు.

'ఆధార్' కోసం బారులు



ఖానాపూర్ టీజీబీ కేంద్రం వద్ద ప్రజలు

ఖానాపూర్: ప్రభుత్వం ఆరుగ్యారంటీలకు దరఖాస్తులు స్వీకరిస్తున్న నేపథ్యంలో ప్రజలు ఆధార్ కేంద్రాల వద్ద బారులు తీరుతున్నారు. ఆధార్‌లో సవరణలతోపాటు ఫోన్ నెంబర్ లింక్ కారణంతో పథకాలకు అర్హత కోల్పోతామనే ఉద్దేశంతో బాధితులు తెల్లవారుజామునే కేంద్రానికి వచ్చి రాత్రి వరకు ఉంటున్నారు. ఖానాపూర్‌లో మూడు కేంద్రాలు సరిపోవడం లేదని.. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరారు.

ప్రజాపాలన దరఖాస్తులు ప్రారంభం

- గ్రామసభలకు తరలివచ్చిన జనం
- ఏర్పాట్లు పరిశీలించిన ప్రత్యేకాధికారులు



సోన్: సాకెరలో దరఖాస్తు పరిశీలిస్తున్న అధికారి



కుంటాల: అంబకంటి తండాలో దరఖాస్తు స్వీకరిస్తున్న ఎంపీపీ గజ్జారాం యాదవ్



కుభీర్ : అంతర్నిలో దరఖాస్తు ఇస్తున్న మహిళ



భైంసాలోని కుంట ప్రాంతంలో..

సోన్: మండలంలోని సాకెర గ్రామంలో 92 దరఖాస్తులు, ఓల్డ్‌పోచంపాడ్ గ్రామంలో 111 దరఖాస్తులు వచ్చినట్లు జెడ్పీ డిప్యూటీ సీఈవో శంకర్ తెలిపారు. అదనపు కలెక్టర్(రెవెన్యూ)కిశోర్‌కుమార్ గ్రామాల్లో పర్యటించి సిబ్బందికి సూచనలు చేశారు. ఎంపీపీ మానసరెడ్డి, ఎంపీడీఓ మోహన్ రెడ్డి, తహసీల్దార్ శివరాజ్, ఎంపీఓ ఖలీల్ హైమద్, ఏఈ శ్రీనివాస్, ఏఈఓ అశోక్, సర్పంచ్ సుప్రజ, మమత, కార్యదర్శులు పాల్గొన్నారు.

నిర్మల్ మండలంలో 1290 దరఖాస్తులు

నిర్మల్‌రూరల్: మండలంలోని ఆయా గ్రామాల్లో ఆరు గ్యారంటీలకు 1290 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో సాయిరాం తెలిపారు. మండలంలోని నాలుగు గ్రామాల్లో గురువారం ప్రజాపాలనలో భాగంగా గ్రామసభలు నిర్వహించారు కొట్ల(కె)లో 352, తాంశ130, అక్కాపూర్‌లో 558 ముఠాపూర్‌లో 250 మంది దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు. అక్కాపూర్‌లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ ఫైజల్ అహ్మద్ పరిశీలించారు.

నర్సాపూర్(జి): మండలంలోని అర్లి(కె), అంజనీ తండా, నందన్, రాంపూర్ గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎంపీపీ కొండ్ర రేఖ ప్రారంభించారు. మండల ప్రత్యేకాధికారి అంజిప్రసాద్, వైస్‌ఎంపీపీ లక్ష్మి, ఎంపీడీఓ వనజ, ఎంపీఓ శ్రీనివాస్‌గౌడ్, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని పొట్టపెల్లి(కే) గ్రామంలో ప్రజాపాలనను అధికారులతో కలిసి ఎంపీపీ పద్మ ప్రారంభించారు. సర్పంచ్ హైమవతి, జెడ్పీటీసీ రాజేశ్వర్, మండల ప్రత్యేకాధికారి శ్యామ్‌రావు, తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో చంద్రశేఖర్, ఏవో ప్రవీణ్ కుమార్, ఎంఈఓ మధుసూదన్, ఎంపీఓ నసీరుద్దీన్, ఏఈ మహేశ్ తదితరులున్నారు.

దిలావర్‌పూర్: మండలంలోని సాంగ్వి, కాల్వ గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించారు. సాంగ్వి గ్రామంలో 357 దరఖాస్తులు రాగా.. కాల్వ పంచాయతీలో 353 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో మోహన్, తహసీల్దార్ స్రవంతి, ఎంపీవో అజీజ్ ఖాన్ తెలిపారు. ప్రత్యేకాధికారి, డీసీఓ శ్రీనివాస్‌రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.



పొట్టపెల్లిలో మాట్లాడుతున్న ఎంపీపీ పద్మ



దిలావర్‌పూర్: కాల్వ గ్రామంలో..

సారంగపూర్: మండలంలోని దుప్యాతండా, పోట్యా, వైకుంఠాపూర్, ప్యారమూర్ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో 937 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో సరోజ తెలిపారు. ఇన్‌చార్జి ఎంపీపీ పతాని రాధ, మండల ప్రత్యేకాధికారి గంగాధరయ్య, తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీఓ తిరుపతిరెడ్డి, సర్పంచులు, కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

మామడ: మండలంలోని లింగాపూర్‌లో దరఖాస్తులు స్వీకరించారు. నిర్మల్ ఆర్డీవో రత్నకల్యాణి పరిశీలించారు. జెడ్పీటీసీ సోనియా, తహసీల్దార్ సర్ఫరాజ్ నవాజ్, ఎంపీడీవో రమేశ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముధోల్ నియోజకవర్గంలో..

తానూరు: తొలిరోజైన గురువారం మండలంలోని బామ్ని గ్రామ పాఠశాలలో ప్రజల నుంచి ఆరు గ్యారంటీల కోసం అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీడీవో శ్రీనివాస్, జెడ్పీ వైస్ చైర్మన్ సాగరబాయి, వైస్ ఎంపీపీ చంద్రకాంత్ యాదవ్, బాశెట్టి రాజన్న తదితరులు ఉన్నారు.

భైంసారూరల్: మండలంలోని తిమ్మాపూర్, పేండ్‌పెల్లి, సిరాల, మాంజ్రి గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. డీఎల్‌పీఓ శివకృష్ణ, ఆర్డీవో కోమల్‌రెడ్డి, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీఓ గోపాలకృష్ణారెడ్డి తదితరులున్నారు.

కుంటాల: మండలంలోని అంబకంటితండా, వెంకూర్, విఠాపూర్, అంబుగామ గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎంపీపీ అప్క గజ్జారాం యాదవ్ ప్రారంభించారు. మండల ప్రత్యేక అధికారి మసార్‌రావు, తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్‌ఖాన్, ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, ఎంపీవో రహీం, ఏపీవో నవీన్, ఏపీఎం అశోక్ పాల్గొన్నారు.

భైంసాటౌన్: పట్టణంలోని 1, 2 వార్డులకు సంబంధించి కుంట ప్రాంతంలోని ఫిల్టర్‌బెడ్ వద్ద, 14, 15 వార్డులకు సంబంధించి కిసాన్‌గల్లిలోని పాత మున్సిపల్ భవనంలో వార్డు అధికారులు, ఆశ, అంగన్‌వాడీ టీచర్లు దరఖాస్తులు స్వీకరించారు. మున్సిపల్ ఆధ్వర్యంలో దరఖాస్తుల నింపేందుకు హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు.

లోకేశ్వరం: మండలంలోని భాగాపూర్, కిష్టాపూర్, కన్కపూర్, అబ్దుల్లాపూర్ గ్రామాల్లో దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. భాగాపూర్‌లో 142 దరఖాస్తులు, కిష్టాపూర్‌లో 181, కన్కపూర్‌లో 401, అబ్దుల్లాపూర్‌లో 881 దరఖాస్తులు వచ్చినట్లు మండల ప్రత్యేకాధికారి రమేశ్ తెలిపారు. నిర్మల్ డీఆర్వో లోకేశ్వర్‌రావు, జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణ్‌రెడ్డి, తహసీల్దార్ మోతీరాం, ఎంపీడీవో సోలమాన్‌రాజ్, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, ఎస్సై సాయికుమార్ పాల్గొన్నారు.



లోకేశ్వరం: కన్కపూర్‌లో స్వీకరిస్తున్న అధికారి

కుభీర్: మండలంలోని అంతర్ని, సౌన, పాంగ్ర, డొడర్నా, రాంనాయక్ తండాలో ఆరు గ్యారంటీలకు దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీపీ తూము లక్ష్మీబాయి, జెడ్పీటీసీ అల్కాతాయి, ఎంపీడీవో లింబాద్రి, తహసీల్దార్ ఎం.సోము, సర్పంచ్‌లు సునీత, మహిపాల్‌రెడ్డి, లక్ష్మి, రాథోడ్ శంకర్, ఎంపీటీసీ కృష్ణకళ గంగారావ్ పాల్గొన్నారు.

ముధోల్: మండల కేంద్రంతోపాటు మచ్కల్, చించాల గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించినట్లు ఎంపీడీవో సురేశ్‌బాబు, తహసీల్దార్ లతీకొద్దిన్ అన్నారు.

భైంసా: బాసర మండలంలోని దోడాపూర్, లాబ్ది, ఓని, కిర్గుల్(కె) గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ పవనచంద్ర తెలిపారు. అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఖానాపూర్ నియోజకవర్గంలో..

ఖానాపూర్: మండలవ్యాప్తంగా తొలిరోజు 2085 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. పట్టణంలోని ఒకటో వార్డులోని శాంతినగర్ హనుమాన్ ఆలయం వద్ద జరిగిన వార్డుసభలో 432 దరఖాస్తులు, రెండో వార్డు పరిధిలో శివాజీనగర్ కాలనీలోని మహాలక్ష్మి ఆలయం వద్ద వార్డుసభలో 361 వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. తర్లపాడ్ గ్రామంలో 256 దరఖాస్తులు, మస్కాపూర్‌లో 525, సత్తనపల్లి 239, సుర్జాపూర్‌లో 272 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ పరిమల్ బౌమిక్, ఎంపీడీవో మల్లేశ్ తెలిపారు. మస్కాపూర్‌లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్మల్ ఆర్డీవో రత్నకల్యాణి పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో అంకం రాజేందర్, కావలి సంతోష్, సుమన్, మోహిద్, మహేందర్, సాగర్, అనురాధ, సరిత, హరీశ్, పెద్దినర్సయ్య, విజయ్, రాజమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



ఖానాపూర్: మస్కాపూర్‌లో ఆర్డీవో రత్నకల్యాణికి దరఖాస్తు అందిస్తున్న వృద్ధురాలు

పెంబి: మండలంలోని వేణునగర్, వెంకంపోచంపాడ్, కర్ణంలొద్ది, యాపల్‌గూడ గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించారు. మండల ప్రత్యేకాధికారి అంబా జీ, వైస్ ఎంపీపీ గంగారెడ్డి, జెడ్పీటీసీ జానుబాయి, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, ఎంపీవో రత్నాకర్‌రావు, ఏపీఎం గంగారెడ్డి తదితరులు ఉన్నారు.

కడెం: దరఖాస్తుల స్వీకరణలో ఇబ్బందుల్లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డీఆర్డీవో, మండల ప్రత్యేకాధికారి విజయలక్ష్మి అన్నారు. మండలంలోని నచ్చన్‌ఎల్లాపూర్, సారంగపూర్ గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాన్ని పరిశీలించారు. హెచ్‌ఆర్ మేనేజర్ సుధాకర్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీవో ఉపేందర్, సర్పంచ్ గంగన్న, ఏపీవో జయదేవ్ తదితరులు ఉన్నారు.



కడెం: నచ్చన్‌ఎల్లాపూర్‌లో ఏర్పాట్లు పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి విజయలక్ష్మి

దస్తురాబాద్: మండలంలోని ఆకొండపేట, మున్యాల్‌తండా గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించినట్లు మండల ప్రత్యేకాధికారి రాజేశ్వర్ తెలిపారు. ఎంపీపీ కిషన్, వైస్‌ఎంపీపీ రాజునాయక్, జెడ్పీటీసీ శారద, ఎంపీడీవో విజయభాస్కర్, తహసీల్దార్ జాకీర్, ఎంపీవో అనిల్ తదితరులు ఉన్నారు.

పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

సోన్: మండలంలోని పాక్‌పట్ల గ్రామంలో గురువారం ఐదు చేతుల ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన ఊర పండుగను వీడీసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. విగ్రహాలను వీధుల గుండా మంగళహారతులతో, డప్పుచప్పుళ్ల నడుమ పోతరాజుల విన్యాసాలతో ఊరేగించారు. వీడీసీ సభ్యులు గోపి గౌడ్, రాజారెడ్డి, నర్సయ్య పాల్గొన్నారు.

సన్మానం

దిలావర్‌పూర్: కుబీర్ మండలానికి చెందిన జాదవ్ మాధవ్ పాటిల్ అయోధ్యకు మహా పాదయాత్ర చేపట్టిన విషయం తెలిసిందే. గురువారం దిలావర్‌పూర్ చేరుకున్న మాధవ్ పాటిల్‌కు స్థానిక అయ్యప్ప గురుస్వామి సాయిరాం, స్వాములు పండ్లు, ఫలహారం అందజేశారు. స్థానిక నవాంజేయ ఆలయంలో మాధవ్ పూజలు చేశారు. హిందూ వాహిని నాయకులు సంభు భోజారం, కుస్తాపురం రమేశ్, బిట్టు, నిరంజన్‌రెడ్డి, సాయినాథ్ పాల్గొన్నారు.

పంచామృతాలతో అభిషేకం

ఖానాపూర్: పట్టణంలో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి పేటతుళ్లై కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అయ్యప్ప ఆలయంలో అర్చకులు నర్ర నితీశ్, జగన్నాథం విజయ్ ఆధ్వర్యంలో స్వామివారి ప్రతిమలకు పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం పల్లకిసేవ నిర్వహించారు. రాజన్న తదితరులు ఉన్నారు.

మహా మండల పూజ



పూజలో ఆలయ ధర్మకర్తలు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని హరిహర క్షేత్రం మల్లన్నగుట్ట ఆలయం నందు అయ్యప్ప మహా మండల పూజ కార్యక్రమం బుధవారం రాత్రి నిర్వహించారు. శబరిమల ప్రధాన అర్చకులు నంబూద్రి, గురుస్వాముల ఆధ్వర్యంలో పూజలు చేశారు. ఆలయ ధర్మకర్తలు అల్లోల వినోదమ్మ–మురళీధర్ రెడ్డి పూజలో పాల్గొన్నారు. అయ్యప్పకు పంచామృతాలతో అభిషేకం, పుష్పార్చన, మెట్లపూజ, తదితర పూజలు చేశారు. భజన మండలి ఆధ్వర్యంలో భజనల అనంతరం అల్పాహారం ఏర్పాటు చేశారు. గురుస్వామి మూర్తి, కోశాధికారి వేణుగోపాల్ రెడ్డి, గురుస్వాములు పాకాల రాంచందర్, స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

కుంటాల: దొంగతనాలు జరగకుండా గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని భైంసారూరల్ సీఐ నైలునాయక్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఓలా గ్రామంలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా ధ్రువపత్రాలు సరిగా లేని 113 బైక్‌లు, రెండు ఫోర్‌వీలర్లు, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వాహనాలకు జరిమానా విధించి చలాన్లు చెల్లించేలా చర్యలు తీసుకున్నారు. ఈసందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ మాట్లాడారు. వాహనదారులు తప్పనిసరిగా అన్ని పత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు. అపరిచితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సైలు హన్మాండ్లు, షరీఫ్, వీడీసీ చైర్మన్ నాలం మహేందర్, హైమద్ భాషా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐ నైలు నాయక్

రాములోరి అక్షింతల శోభాయాత్ర

కుంటాల: మండలంలోని అందాకూర్ గ్రామానికి గురువారం అయోధ్య రాములోరి అక్షింతలు చేరాయి. మహిళలు మంగళహారుతులతో స్వాగతం పలుకగా శోభాయాత్రగా వెళ్లి స్థానిక శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భద్రపరిచారు. సర్పంచ్ కిషన్, ఎంపీటీసీ మధుకర్, హిందూ వాహిని సభ్యులు పండరి, ప్రశాంత్, సృజన్ పాల్గొన్నారు.

కుభీర్: మండల కేంద్రంలోని బట్టిగల్లి హనుమాన్ ఆలయం నుంచి విఠలేశ్వర మందిరం వరకు అయోధ్య అక్షింతల శోభాయాత్ర సాగింది. మహిళలు హారతులతో పాల్గొన్నారు. అనంతరం వాటిని ఆలయంలో భద్రపరిచారు. బి.విఠల్, ధర్మజాగరణ జిల్లా ఉపాధ్యక్షుడు పీరాజి, ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా కార్యావాహ ఆడెపు శ్రీనివాస్, కరసేవకులు భగవాన్ సింగ్, నర్సింగ్, శిశుమందిర్ ప్రధానాచార్యులు హన్మాండ్లు, ధర్మజాగరణ ప్రముఖ్ లింగారెడ్డి, పోశెట్టి, శ్రీనివాస్, శివలింగు, శ్యాం, హిందూ వాహిని కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కడెం: మండల కేంద్రంలో రాములోరి అక్షింతలను పల్లకిలో ఉంచి పెద్దూర్ నుంచి స్థానిక సీతారామచంద్రస్వామి ఆలయానికి శోభాయాత్రగా తీసుకెళ్లారు. అనంతరం వాటిని భద్రపరిచారు. ఇంటింటికీ అంక్షితలను పంపిణీ చేస్తామని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.



కుంటాల శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

దస్తురాబాద్: శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం శ్రీరామచంద్రమూర్తి అయోధ్య అక్షింతల ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించారు. అక్షింతల శోభాయాత్ర దస్తురాబాద్ బస్టాండ్ నుంచి లక్ష్మీనరసింహ ఆలయం వరకు సాగింది. గ్రామపెద్దలు, భక్తులు ఉన్నారు.

కేంద్ర పథకాలపై అవగాహన

ఖానాపూర్: మండలంలోని మస్కాపూర్, సుర్జాపూర్ గ్రామాల్లో భారత్ వికసిత్ సంకల్ప్‌యాత్ర గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర పథకాలైన గరీబ్ కల్యాణ్, దీన్‌దయాల్ అంత్యోదయ, ఈజీఎస్, ఉజ్వల, పీఎంకిసాన్ సమ్మాన్ నిధి, ఆయుష్మాన్ భారత్ తదితర పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఎల్‌ఈడీ తెరపై వీడియోలు ప్రదర్శించి గ్రామస్తులకు క్యాలెండర్‌లు, కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కె.శ్రీనివాస్, లోకిని జూని, గిరి, భూమన్న, ఉపేందర్, శివ, తదితరులు ఉన్నారు.

సంస్కృతికి నిలయంగా శిశు మందిరాలు

నిర్మల్‌చైన్‌గేట్: శ్రీ సరస్వతీ శిశుమందిరాలు సంస్కృతి నిలయాలు అని విభాగ్ కార్యదర్శి కట్టా నాగచారి, ప్రబంధ కారిణి సభ్యులు శ్రీకాంత్ ఆర్య అన్నారు. శ్రీ సరస్వతీ శిశు మందిర్ బుధవార్‌పేట్ పాఠశాలలో గురువారం పోషకుల సమావేశం నిర్వహించారు. దీనికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని పోషకులకు మార్గదర్శనం చేశారు. శిశు మందిరాల్లో సంస్కృతం, సదాచారం బోధించడం ద్వారా పిల్లలు సన్మార్గంలో పయనిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానాచార్యులు కొండూరు నరేశ్ పోషకులు, ఆచార్యులు పాల్గొన్నారు.

తెరపైకి కొత్త ఎంపీపీ..?

- అసెంబ్లీ ఎన్నికల అనంతరం భైంసా మండలంలో మారుతున్న రాజకీయం
- వైస్ ఎంపీపీ పదవికి గంగాధర్ రాజీనామా
- ఆమోదించిన జెడ్పీ సీఈఓ

భైంసా/భైంసారూరల్: భైంసా మండల అధ్యక్ష పదవికి కొత్తపేరు వినిపిస్తుంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పవార్ రామారావుపటేల్ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో మండల రాజకీయం మారిపోయింది. భైంసా మండలంలో సర్పంచులు బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసిన 24 గంటల్లోనే మండల ఉపాధ్యక్షుని(వైస్‌ఎంపీపీ)గా కొనసాగుతున్న గంగాధర్ తన పదవికి రాజీనామా చేశారు. గురువారం నిర్మల్‌లో జెడ్పీ సీఈఓ కార్యాలయంలో ఉపాధ్యక్ష పదవికి రాజీనామాచేశారు. అధికారులు కూడా రాజీనామాను ఆమోదించారు.

భైంసా మండలంలో 11 స్థానాలు..

భైంసా మండలంలో 11 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. వానల్‌పాడ్ ఎంపీటీసీ స్థానం నుంచి గెలుపొందిన కల్పన ఎంపీపీగా, ఎగ్గాం ఎంపీటీసీ స్థానం నుంచి గెలుపొందిన గాజుల గంగాధర్ వైస్ ఎంపీపీగా కొనసాగారు. బీఆర్‌ఎస్ అభ్యర్థుల మద్దతుతో ఇప్పటివరకు ఎంపీపీగా పని చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా రామారావ్ పటేల్ విజయం సాధించడంతో బీజేపీ మద్దతుతో భైంసా ఎంపీపీ ఎన్నికయ్యేలా వ్యూహాత్మకంగా అడుగులేస్తున్నారు. ఇప్పటికే పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు బీఆర్‌ఎస్ నుంచి బీజేపీలోకి చేరారు. అందులో భాగంగానే వైస్ ఎంపీపీ రాజీనామా చేసినట్లు సమాచారం. త్వరలోనే ఎంపీపీ కల్పన కూడా తన పదవికి రాజీనామా చేయనున్నట్లు సమాచారం. ఎమ్మెల్యే రామారావుపటేల్ సూచించిన వారే నూతన ఎంపీపీ కానున్నారు. భైంసా మండలంలో 11 మంది ఎంపీటీసీల్లో 9 నుంచి 10 మంది బీజేపీకే మద్దతిస్తున్నట్లు సమాచారం.



భైంసా ఎంపీడీఓ కార్యాలయం

గతంలో ఎన్నిక ఇలా..

ప్రస్తుత పాలకమండలిలో గతంలో జరిగిన ఎన్నికల్లో 11 స్థానాలకు గాను బీఆర్‌ఎస్ అభ్యర్థులు 5, కాంగ్రెస్–4, బీజేపీ–2 సీట్లను దక్కించుకున్నారు. కామోల్ స్థానం నుంచి నర్సారెడ్డి(బీఆర్‌ఎస్), చుచుంద్ స్థానం నుంచి ముంతాజ్‌బేగ్ (బీఆర్‌ఎస్), వాలేగాం స్థానం నుంచి మానిక్‌రావు(బీఆర్‌ఎస్), వానల్‌పాడ్ స్థానం నుంచి కల్పనజాదవ్(బీఆర్‌ఎస్), కోతల్‌గాం స్థానం నుంచి లక్ష్మి(బీఆర్‌ఎస్), దేగాం స్థానం నుంచి సావిత్ర (కాంగ్రెస్), మిర్జాపూర్ స్థానం నుంచి అబ్దుల్ రజాక్(కాంగ్రెస్), తిమ్మాపూర్ స్థానం నుంచి చాకెటి అశోక్(కాంగ్రెస్), ఇలేగాం స్థానం నుంచి అమ్రపాలి(కాంగ్రెస్), ఎగ్గాం స్థానం నుంచి గంగాధర్(బీజేపీ), మహాగాం స్థానం నుంచి పోశెట్టి(బీజేపీ) గెలుపొందారు.

నాగపూర్‌కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

ఖానాపూర్: మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలకు గురువారం పట్టణంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల పార్టీ శ్రేణులు వాహనాల్లో వెళ్లారు. లక్ష్మీపతిగౌడ్, చంద్రయ్య, రాజు, దశరథ్, మక్కల రమేశ్, వెంకటి, సంతోశ్, నాగేశ్, యోగి, తదితరులు ఉన్నారు.

సారంగపూర్: మండలంలోని గ్రామాల కాంగ్రెస్ నాయకులు జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాగపూర్ సభకు వాహనాల్లో వెళ్లారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దశరథ రాజేశ్వర్, ముత్యంరెడ్డి, హాదీ, నర్సయ్య, సత్యపాల్‌రెడ్డి ఉన్నారు.

ముధోల్: కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలకు ఆ పార్టీ మండల ఇన్‌చార్జి గంగారెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు బస్సుల్లో తరలివెళ్లారు. ఎంపీటీసీ ఆత్మ స్వరూప్, రవి, భోజారాం, ముత్యం, ఖాలీద్ పటేల్, నాని భోజన్న, దిగంబర్ తదితరులున్నారు.

కడెం: ఆవిర్భావ వేడుకలకు కడెం, అంబారిపేట్ తదితర గ్రామాల నుంచి వాహనాల్లో వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దుర్గభవాని, కట్ల సాగర్, రమేశ్, శంకర్, సతీశ్, నారాయణ తదితరులున్నారు.



ఖానాపూర్ నుంచి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

కుంటాల: మండలంలోని ఆయా గ్రామాల నాయకులు నాగపూర్ సభకు తరలివెళ్లారు. మాజీ జెడ్పీ చైర్మన్ జుట్టు అశోక్, మాజీ ఎంపీపీ సయ్యాజి భోజారాం పటేల్, నాగారావు, మోతిలాల్ పటేల్, సయ్యద్ ఖలీం, దత్తురాంపటేల్, జగన్‌రెడ్డి, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు మండలాధ్యక్షుడు ఒడ్నాల రాజేశ్వర్ ఆధ్వర్యంలో నాగ్‌పూర్ సభకు వెళ్లారు. ఈటెల శ్రీనివాస్, నాగేశ్, ప్రతాప్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రాంరెడ్డి, రాజేందర్, రవి తదితరులు ఉన్నారు.

సాయిబాబా ఆలయంలో పూజలు

నిర్మల్‌టౌన్: పట్టణ శివారులోని గండి రామన్న క్షేత్రంలో కొలువుదీరిన సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్ లక్కడి జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజాది కార్యక్రమాల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. మధ్యాహ్న హారతి అనంతరం అన్నదానం చేశారు. గురువారం అన్నదాతలుగా నిలిచిన రాధాబాయి–మనోహర్ చావ్లా, అంగ వరలక్ష్మి–రవీందర్ దంపతులతో పాటు, నీల నర్సుబాయి, మురళీధర్‌రెడ్డిని శాలువా, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో సాయి దీక్ష సేవా సమితి సభ్యులు జైపాల్‌రెడ్డి, ఉప్పుల నందు, జిందం గోవర్ధన్, సోమేశ్, జొన్నల మనోహర్, రాజేశ్, మహేందర్, చౌదరి పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని కల్లూర్ సాయిబాబా ఆలయంలో గురువారం భక్తుల సందడి నెలకొంది. వివిధ గ్రామాల మహిళలు సాయినామ స్మరణ చేస్తూ పాదయాత్రగా వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు.